విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

మంగళవారం 20 మే 2025   8 పేజీలు

కార్యకర్తలే టీడీపీకి పునాదులు

- కార్యకర్తల త్యాగాలు వెలకట్టలేనివి
- జగన్ చేసిన అప్పులు తీర్చుతూ..అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నాం
- హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం
- వైసీపీ, బ్లూ మీడియా అసత్య ప్రచారాలు నమ్మొద్దు
- రూ.450 కోట్లతో తాగునీటి పథకానికి ప్రతిపాదనలు
- మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి
- కోలాహాలంగా టీడీపీ మినీ మహానాడు

విశాలాంధ్ర-కొండపి : టీడీపీకి కార్యకర్తలే బలమైన పునాదులని, కార్యకర్తల త్యాగాలు వెలకట్టలేనివని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం ప్రకాశం జిల్లా కొండపిలోని శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో కొండపి నియోజకవర్గ మినీ మహానాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి డోలా, మ్యారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలనుద్దేశించి మంత్రి వీరాంజనేయస్వామి మాట్లాడుతూ టీడీపీకి కార్యకర్తలే బలమైన పునాదులు, కార్యకర్తల త్యాగాలు వెలకట్టలేనివి. కార్యకర్తల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో నియోజకవర్గంలోని 41మంది టిడిపి కార్యకర్తలపై మోపిన అక్రమ కేసులను ఎత్తివేసాం. గత ముఖ్యమంత్రి జగన్ తన చేతకాని అసమర్ధ పాలనతో రాష్టాన్ని అప్పుల ఉబిలోకి నెట్టారు. ఓ వైపు జగన్ చేసిన అప్పులు తీర్చుతూ..మరో వైపు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. పింఛను రూ.4 వేలకు పెంచాం. దీపం గ్యాస్ సిలిండర్లకి మిగతా 2 లో ...

జూన్‌లో సీపీఐ జిల్లా మహాసభలు

జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ

విశాలాంధ్ర-దర్శి : భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ 17వ జిల్లా మహాసభలు దర్శిలో జరుగుతున్నాయని ఆ మహా సభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ కోరారు. జూన్ 21,22,23 తేదీలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం స్థానిక ప్రశాంత స్కూలు ఆడిటోరియంలో దర్శి నియోజకవర్గ 6వ మహా సభలు జరిగాయి. ఈ మహా సభలు సందర్భంగా సీపీఐ జెండాను సీనియర్ నాయకురాలు చెన్నెబోయిన లక్ష్మీ దేవి ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ దేశంలో ప్రజలు అనేక సమస్యలతో అల్లాడుతున్నారని ప్రధాని నరేంద్ర మోడీ కులాల మధ్య మతాల మధ్య గొడవలు సృష్టిస్తున్నారని విమర్శించారు. యువతకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉపాధి అవకాశాలు కల్పించకుండా నిరుద్యోగతను పెంచుతున్నా రన్నారు. రాష్ట్రంలో ఉన్న అధికార, ప్రతిపక్ష పార్టీలు బిజెపికి తొత్తులుగా మారి రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. సూపర్ సిక్స్ అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.రవీంద్రబాబు మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర, జిల్లా సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమ మిగతా 2 లో ...

నాటుసారా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి 4 లో..

ప్రజా ఫిర్యాదులను నిర్ణీత కాలపరిమితిలో

విచారణ చేయాలి

ఎస్పీ దామోదర్ సూచన

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రజా ఫిర్యాదులకు త్వరిత పరిష్కారం చూపుటకు సోమవారం 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (మీ కోసం) కార్యక్రమమును జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ దామోదర్ నిర్వహించారు. జిల్లాలో వివిధ గ్రామీణ, పట్టణ ప్రాంతాల నుండి ఫిర్యాదు దారులు నేరుగా వచ్చి తమ తమ ఫిర్యాదులను వ్రాతపూర్వకంగా జిల్లా ఎస్పీకి, పోలీస్ అధికారులకు విన్నవించుకున్నారు. అధికారులు వారితో ముఖాముఖిగా మాట్లాడి ఫిర్యాదుల గురించి సవివరంగా అడిగి తెలుసుకుని వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదుల గురించి సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి ఆయా ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి డిఎస్పీ సురేష్ బాబు, మహిళా పియస్ డిఎస్పీ రమణ కుమార్, ఎస్టీ, ఎస్సీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, డీటీసి ఇన్స్పెక్టర్ షమీముల్లా పాల్గొన్నారు.

25 వేల మెట్రిక్ టన్నులు

- ధాన్యం సేకరణకు ప్రభుత్వ ఆమోదం
- కలెక్టర్ జె.వెంకటమురళి వెల్లడి

విశాలాంధ్ర - బాపట్ల : రైతులకు మద్దతు ధర కల్పించడంలో భాగంగా 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు ప్రభుత్వం ఆమోదించిందని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. జిల్లా అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో కలెక్టర్ సమావేశం అయ్యారు. వర్చువల్ విధానం ద్వారా డివిజన్, మండల స్థాయి అధికారులతోనూ ఆయన సమావేశం నిర్వహించారు. ధాన్యం సేకరణలో బాపట్ల జిల్లాలో ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం జిల్లాకు లక్ష్యం కాగా, ఇప్పటివరకు 29 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామన్నారు. బయట మార్కెట్లో ధాన్యం ధరలు తగ్గడం, అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు నష్టపోతున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామన్నారు. బాపట్ల జిల్లాలో అత్యధికంగా ధాన్యం పంట సాగవుతున్న నేపథ్యంలో ధాన్యం సేకరణ లక్ష్యం పెంచేలా అనుమతులు ఇవ్వాలని పలుమార్లు కోరినట్లు చెప్పారు. స్పందించిన ప్రభుత్వం తాజాగా 25వేల మెట్రి టన్నుల ధాన్యం సేకరణకు అనుమతులు ఇచ్చిందన్నారు. తాజా అనుమతులతో జిల్లాలో మొత్తంగా 55 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని నిర్ణయం తీసుకుందన్నారు. ధాన్యం సేకరణ వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పి- ఫోర్ విధానంలో బంగారు కుటుంబాలు మార్గదర్శిలను అనుసంధానించే ప్రక్రియ చేపట్టాలని ఎంపీడీవోలను కలెక్టర్ వెంకటం మురళి ఆదేశించారు. బంగారు కుటుంబాలకు మార్గదర్శిలు అందించే సహాయం ఎలా చేరవేయాలో ప్రణాళికల రూపొందించాలన్నారు. నీటి తీరువా వసూలు జిల్లాలో రూ.19 కోట్లు లక్ష్యం కాగా, గడచిన పది రోజుల్లో రేపల్లె రెవిన్యూ డివిజన్ పరిధిలో రూ.75 లక్షలు, బాపట్ల డివిజన్ లో రూ.27 లక్షలు, చీరాల డివిజన్ లో రూ.11 లక్షలు సొమ్మును వసూలు చేశామన్నారు.

వైభవంగా ప్రసన్నాంజనేయ స్వామి

మహా కుంభాభిషేకం

పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి గొట్టిపాటి

విశాలాంధ్ర - అద్దంకి : సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం మహా కుంభాభిషేకం కార్యక్రమాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. జగద్గురు శృంగేరి పీఠాధిపతి విధుశేఖర భారతి స్వామి ఆధ్వర్యంలో ధ్వజ యంత్ర స్థాపన జీవధ్వజస్తంభ ప్రతిష్ఠ, విమాన శిఖర కుంభాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ప్రసన్నాంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాపట్ల ప్రకాశం పల్నాడు గుంటూరు జిల్లాల భక్తులు పెద్ద ఎత్తున హాజరై కుంభాభిషేక మహోత్సవాన్ని తిలకించారు. భక్తులకు దేవస్థానం, సామాజిక సత్రాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఏర్పాటు చేశారు. అద్దంకి సీఐ సుబ్బరాజు ఆధ్వర్యంలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

కొండపిలో తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర-కొండపి : పహల్గాం ఉగ్రదాడి అనంతరం జరిగినయుద్ధంలో భారత సైనికులు చూపిన పోరాట స్ఫూర్తికి యావత్ దేశం గర్విస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా పూర్తయిన సందర్భంగా సోమవారం ప్రకాశం జిల్లా కొండపిలో ప్రభుత్వ భవన కాంప్లెక్స్ నుండి సీతారామ కళ్యాణ మండపం వరకు భారీ జాతీయ జెండాతో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి, మ్యారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ ఉగ్ర వాదం ప్రపంచానికి పెను విపత్తు, ఉగ్రవాదాన్ని అణచివేయాల్సిందే. పహల్గంలో మన దేశ పౌరులపై జరిగిన ఉగ్రదాడికి బదులుగా ప్రధాని మోడీ నాయకత్వంలో ఆపరేషన్ సింధూర్ ని భారత సైన్యం విజయవంతంగా పూర్తి చేసింది. యుద్ధంలో మన దేశ సైనికులు చూపిన పోరాట స్ఫూర్తికి యావత్ దేశం మొత్తం గర్విస్తోంది. యుద్ధంలో మరణించిన అనంతపురం జిల్లాకు చెందిన వీర జవాన్ మురళీ నాయక్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలిచిందని మంత్రి డోలా అన్నారు.

ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పరిస్థితిని నిరంతరం గమనిస్తూ ప్రజలకు అవసరమైన సహాయం చేసేందుకు జిల్లా స్థాయిలో ప్రకాశం భవనంలో 1077 టోల్ ఫ్రీ నెంబరుతో ప్రత్యేక కంట్రోలు రూమును జిల్లా కలెక్టరు ఎ.తమీమ్ అన్సారియా ఏర్పాటు చేశారు. ఈ నెల 19వ తేదీ సాయంత్రం నుంచి 23వ తేదీ వరకు ఈ కేంద్రం నిరంతరాయంగా పనిచేస్తుంది. ఇందుకోసం రెవెన్యూ, పోలీస్, విద్యుత్, పశుసంవర్ధక, వైద్య సిబ్బందిని ప్రత్యేకంగా కలెక్టరు కేటాయించారు. ప్రతి 12 గంటలకు ఒక టీమ్ పనిచేసేలా రెండు బృందాలను ఆయా శాఖల సిబ్బందితో ఏర్పాటు చేశారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ, భారత వాతావరణ శాఖలు చేసిన ముందస్తు హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పర్యవేక్షించేందుకు ఈ కంట్రోల్ రూమును ఏర్పాటు చేసినట్లు కలెక్టరు తెలిపారు. ఈ టోల్ ఫ్రీ నెంబరుకు వచ్చే ఫోన్ కాల్స్ ను రిసీవ్ చేసుకుని ఆ వివరాలను సంబంధిత శాఖల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి సమన్వయంతో తక్షణమే స్పందించేలా ఇందులోని సిబ్బంది పని చేయాలని కలెక్టరు ఆదేశాలు జారీ చేసారు. వర్షాల కారణంగా మండల, డివిజన్ స్థాయి అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టరు నిర్దేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, మండల, డివిజన్ ల స్థాయిలోనూ కంట్రోల్ రూములను ఏర్పాటు చేయాలని చెప్పారు. పారిశుధ్య చర్యలు తీసుకోవాలని అధికారులను ఆమె ఆదేశించారు.

జూన్‌లో సీపీఐ జిల్లా మహా సభలు

(మొదటిపేజీ తరువాయి)

రూపకల్పన దర్శిలో జూన్ 21,22,23 తేదీలలో దర్శిలో జరుగుతాయని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర మహా సభలు ఆగస్టులో రాష్ట్ర మహా సభలు ఒంగోలులో జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభల్లో సీపీఐ సీనియర్ నాయకుడు బి.వీరాంజనేయులు, నియోజకవర్గ కార్యదర్శి ఎం రమేష్ బాబు, కె.హనుమంతరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి, జూపల్లి కోటేశ్వరరావు,పలువురు సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తలే టీడీపీకి పునాదులు

(మొదటిపేజీ తరువాయి)

ముందుగానే డబ్బులు ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం జూన్ నెలలో అమలు చేస్తాం, బ్లూ మీడియా అసత్య ప్రచారాలు ప్రజలు నమ్మొద్దు. గత ఐదేళ్లు పొగాకు రైతులను గాలికొదిలేసిన వైసిపి ప్రభుత్వం నేడు రైతుల్ని రెచ్చగొట్టడం సిగ్గుచేటు. కొండపి నియోజక వర్గంలో ఇప్పటికే రూ.50 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులు చేసాం. రామతీర్థం నుంచి కొండపి నియోజకవర్గానికి తాగునీటి పథకం కోసం రూ 450 కోట్లతో ప్రతిపాదనలు పంపాం. నరేగా నిధులతో ప్రతి పంచాయతీ లో డొంక రోడ్లు నిర్మిస్తాం. సిసి రోడ్లు మినీ గోకులాల బిల్లులు జూన్ నెల నాటికి చెల్లింపులు చేస్తాం. పీఎంజేవైపై కింద 70 ఏళ్ళ దాటిన ప్రతి ఒక్కరికి ఐదు లక్షల ఉచిత వైద్య సౌకర్యం కల్పిస్తున్నాం. మన మిత్ర వాట్సాప్ ద్వారా ప్రజలకు సులభంగా సేవలందిస్తున్నామని ప్రజా సంక్షేమ పరమావధిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని మంత్రి డోలా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'మెగా సమ్మర్ సెలబ్రేషన్' ప్రకటించిన టీకేఎం

విశాలాంధ్ర-ఒంగోలు : ఈ సీజన్ కోసం తమ 'మెగా సమ్మర్ సెలబ్రేషన్' ను టొయోటా ప్రారంభించింది. ఇది దక్షిణ భారతదేశంలోని అధీకృత టొయోటా డీలర్‌షిప్‌లలో అందుబాటులో ఉంటుంది. కొత్త కారు కొనడం, ఉన్న కార్లకు సర్వీసింగ్ చేయడం, సర్టిఫైడ్ యూజ్డ్ కార్లను గుర్తించటం లేదా వాహన ఉపకరణాలను అప్‌గ్రేడ్ చేయడం , ఆకర్షణీయమైన డీల్‌ను పొందటం దీనితో సాధ్యమవుతుంది. 'మెగా సమ్మర్ సెలబ్రేషన్' లో భాగంగా తమ "కస్టమర్-ఫస్ట్" సిద్ధాంతానికి కట్టుబడి, వేసవి నెలల్లో కొత్త టొయోటా కార్లు, టొయోటా కార్ సర్వీస్, ఉపయోగించిన కార్ల కొనుగోలుపై కస్టమర్‌లకు విలువను అందించడం ఈ ప్రచారం లక్ష్యం. ఈ మెగా సమ్మర్ సెలబ్రేషన్ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణలలో టయోటా యొక్క అధీకృత డీలర్‌షిప్‌లలో అందుబాటులో ఉంది. ఈ ప్రచారం గురించి టొయోటా కిర్లోస్కర్ మోటర్ సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ - సౌత్ రీజియన్, చీఫ్ రిప్రజెంటేటివ్ - వైస్ ప్రెసిడెంట్ వైస్‌లైన్ సిగామణి మాట్లాడుతూ, "టొయోటా కిర్లోస్కర్ మోటర్‌లో, మా లక్ష్యం అసాధారణమైన వాహనాలను అందించడంపై మాత్రమే కాదు, ప్రతి కస్టమర్ టచ్ పాయింట్‌ను సౌలభ్యం, సంరక్షణ మరియు సంతృప్తితో పెంచడానికి కట్టుబడి ఉండటం. 'మెగా సమ్మర్ సెలబ్రేషన్'తో, టొయోటా యాజమాన్య అనుభవానికి మరింత విలువను తీసుకురావాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ వేడుకలో భాగంగా, మేము ఉచిత కార్ హెల్త్ చెకప్‌ను కూడా అందిస్తున్నాము, తద్వారా కస్టమర్లు నమ్మకంగా, ఉత్సాహంగా, మనశ్శాంతితో వేసవిలోకి డ్రైవ్ చేయవచ్చు" అని అన్నారు.

ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర -చీమకుర్తి : చీమకుర్తి ఎమ్మెస్సార్ జూనియర్ కళాశాలలో 2006 - 2008 ఇంటర్మీడియట్ బ్యాచి సోమవారం ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, మరియు 2006 - 08 బ్యాచ్ క్లాస్మేట్స్ పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని చెరుకూరు గ్రామంలో సోమవారం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి, శ్రీ పార్వతి దేవి, ధ్వజస్తంభం, పరివార దేవతల విగ్రహ ప్రతిష్ఠ ఆలయ అర్చకులు గూడా ప్రసాద్ ఆధ్వర్యంలో వేద పండితులతో మంత్రోచ్చారణ మధ్య ఎంతో వైభవంగా జరిగింది. ప్రతిష్ఠనం తరం శివపార్వతులకు కళ్యాణం జరిగింది. ఆలయ ప్రాంగణం శివనామ స్మరణతో మార్మోగింది అనంతరం భక్తులు అన్న ప్రసాదాల స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు మండలంలోని వేలాదిమంది చుట్టుపక్కల భక్తులు పాల్గొన్నారు.

సుందరయ్య వర్ధంతి

విశాలాంధ్ర-పామూరు : పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి వేడుకలను సోమవారం స్థానిక సుందరయ్య భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ముందుగా జండా ఆవిష్కరించి సుందరయ్య చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు షేక్ మీరావలి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. షేక్ అల్లాబక్ష్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిది గా విచ్చేసిన ప్రకాశం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటయోధుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు నిర్మాత సిపిఎం మొట్టమొదటి కార్యదర్శిగా నిజాయితీ నిబద్ధత కలిగి పార్టీ అహర్నిశలు కృషిచేసిన పోరాటయోధుడని కొనియాడాతూ నివాళీలు అర్పించారు. ఈ కార్యక్రమంలో షేక్ మహీపిరా, సిహెచ్ వెంకటేశ్వర్లు, కే శంకర్, పి రామయ్య, వైవి నారాయణ, షేక్ మాదారమ్మ, 12వ వార్డు మస్తాన్ సభ్యులు షేక్ రంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

డీసీఎంఎస్ చైర్మన్‌కి ఎస్టీయూ నాయకుల సన్మానం

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ గా ఎన్నిక కాబడిన విద్యాదాత వెలిగండ్ల మండలం వెదుళ్ళ చెరువు గ్రామానికి చెందిన శ్యామల కాశి రెడ్డి తన తండ్రి పేరు మీద శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ స్థాపించి విశిష్ట సేవలందిస్తున్నారు. శ్యామల కాశిరెడ్డి ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా ఆయనను సోమవారం ఎస్‌టియు నాయకులు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు కనిగిరి మండల శాఖ అధ్యక్షులు తుమ్మా వెంకటేశ్వర రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు దొడ్డ తిరుపతిరెడ్డి, గోపవరపు శ్రీనివాసరెడ్డి, బాలసుబ్బారెడ్డి, బోయల వెంకటేశ్వర్లు, జెసి. రమణారెడ్డి, అద్దంకి రంగా, ఇన్నమూరి వెంకటేశ్వర్లు, శనగపల్లి రమేష్, సుంకిరెడ్డి నారాయణరెడ్డి, మోహన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, హనుమంతరావు, ఆదిశేషరెడ్డి, పిచ్చిరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, కందుల రమేష్ రెడ్డి, దేవి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, శ్రీహరి నారాయణరెడ్డి, ముక్కు నాసర రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

మినీ మహానాడుకు తరలిన తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర - కనిగిరి: తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మూలే బాలిరెడ్డి ఫంక్షన్ హాల్ నందు మినీ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు టూరిజం బోర్డు చైర్మన్ నూకసాని బాలాజీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 6 మండలాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. కార్యక్రమానికి వచ్చినవారు రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద పేరు నమోదు చేసుకుని హాజరయ్యేలా ఏర్పాటు చేశారు. ముందుగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం టీడీపీ నేతలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. మృతి చెందిన టీడీపీ శ్రేణుల పేర్లు చదివి వారికి సంతాపం తెలియజేశారు. కెఎస్ఎస్ షీట్ ని సబ్మిట్ చేసి మహానాడుకు సంబంధించి తీర్మానాలను ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ప్రవేశపెట్టడం జరిగింది. అనంతరం డిసియంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డిని ఎయంసి చైర్మన్ యారవ రమా శ్రీనివాసులుని షీప్ సొసైటీ చైర్మన్ తోడేటి గోపి లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి 6 మండలాల టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అధ్యక్షుడికి అర్హుడనే : జిల్లెల్లమూడి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని ఎండ్లూరు పంచాయతీలోని మన్నం వారి పాలెం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు జిల్లెల్లమూడి లక్ష్మీనారాయణ సంతనూతలపాడు మండల పార్టీ అధ్యక్షులుగా నాకు ఒకసారి అవకాశం ఇవ్వాలని సోమవారం ఒక ప్రకటన ద్వారా కోరారు. గత కొన్ని ఏళ్ల నుండి తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నానని టిడిపి పార్టీ బలోపేతం కోసం కష్టపడి పని చేశానని ప్రజలకు అండగా ఉండి అభివృద్ధి కార్యక్రమాలు అనేకం చేపట్టడం జరిగిందన్నారు. అన్ని గ్రామాలలో గ్రామ పార్టీ అధ్యక్షులను నాయకులను కలసి నాకు సహకరించాలని కోరినట్లు వారు తెలిపారు.

వైస్ ఎంపీపీగా మల్లారెడ్డి

విశాలాంధ్ర-మార్కాపురం : మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులుగా కుందూరు మల్లారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన ఎంపిటిసి ల సర్వసభ్య సమావేశంలో సభ్యులందరూ ఈయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మల్లారెడ్డికి ఎన్నికల అధికారి ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. మల్లారెడ్డికి పలువురు ఎంపీటీసీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలిపారు. మల్లారెడ్డి మార్కాపురం మండలంలోని కొండేపల్లి ఎంపీటీసీ గా బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు.

తహసీల్దార్‌కు వీఆర్వోల వినతి

విశాలాంధ్ర-గిద్దలూరు : ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అందరు తహశీల్దారులకు గ్రామ రెవెన్యూ అధికారులు వినతి పత్రాలు సమర్పించడమైనది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల జారీ చేసి ఉన్న జీవో ఎంఎస్ నెంబర్ -4 నందు గ్రామసచివాలయాలు, వార్డు సచివాలయాల రేషనలైజేషన్ ప్రక్రియలో గ్రామ రెవెన్యూ అధికారులకు పని భారం పెరగడంతో మానసిక ఆందోళన తీవ్ర ఒత్తిడితో ఉన్నందున గ్రామరెవెన్యూఅధికారులకు త్వరగా పరిష్కారం చూపవలెను అని గ్రామ సచివాలయం నుంచి తప్పించి 2019కి పూర్వం ఉన్న రెవిన్యూ క్లస్టర్ విధానంలో గ్రామ రెవెన్యూ అధికారులను మండల తాసిల్దార్ ఆధ్వర్యంలో విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని గిద్దలూరు తహసీల్దార్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు వైపి రంగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు అరిగెల వెంకట్రామయ్య, గిద్దలూరు మండల వీఆర్వోలు అచ్చయ్య నాగేంద్ర కొండయ్య, స్వర్ణ దేవి, రామయ్య, మీనిగ ఆంజనేయులు, వెంకటేశ్వర్లు ఎస్ కె కాసిం వల్లి, మోహన్ రమణ, రామలింగయ్య, మండలంలోని వీఆర్వోలు అందరూ పాల్గొన్నారు.

తిరునాళ్ల ప్రశాంతంగా జరుపుకోవాలి

పామూరు సీఐ బీమానాయక్

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండల కేంద్రమైన సీఎస్‌పురంలో ఈ నెల 30వ తేదీ నుంచి వచ్చే నెల 5వ తేది వరకు జరుగుతున్న రాచూరి పెద్దమ్మతల్లి తిరుణాల ప్రశాంతంగా జరుపుకోవాలని పామూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం బీమానాయక్ సూచించారు. సోమవారం శ్రీ రాచూరి పెద్దమ్మతల్లి తిరుణాల సందర్భంగా వడియరాజుల నగర్ పెద్దమ్మ తల్లి గుడివద్ద గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పట్టణంలో వివిధ సామాజిక వర్గాల నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు సమావేశమై ప్రశాంతంగా తిరుణాల నిర్వహించుకోవాలన్నారు. అదే విధంగా శ్రీరాచూరి పెద్దమ్మ తిరుణాల సందర్భంగా ఎటువంటి వివాదాలకు తావు లేకుండా సంతోషకరమైన వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసిమెలిసి అన్ని వర్గాల ప్రజలు వేడుకలు ప్రశాంతంగా జరపుకోవాలన్నారు. ఎవరైనా తిరుణాల సందర్భంగా అలజడులు, గొడవలు సృష్టిస్తే వారు ఏపార్టీవారైనా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తిరుణాల సందర్భంగా పాటకచేరీలు, డ్రామాలు, అశ్లీల నృత్యాలు నిర్వహించకుండా జరుపు కోవాలన్నారు. ఎవరైనా అతిక్రమిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వచ్చే నెల 3,4,5 శ్రీరాచూరి పెద్దమ్మ తల్లి తిరుణాల వైభవంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ ఆర్ సుమన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠలో ప్రముఖులు

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని చెరుకూరు గ్రామంలో సోమవారం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి శ్రీ పార్వతి దేవి, ధ్వజస్తంభ, విగ్రహాల ప్రతిష్ట, పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ పిడిసిసి చైర్మన్ మాదాసి వెంకయ్య ఆయన వెంట మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ దుద్దుగుంట మల్లికార్జున రెడ్డి, మాజీ కన్వీనర్ పల్లాటి వెంకటేశ్వర రెడ్డి, జేష్ఠ వేణుగోపాల్, మాల్యాద్రి, మండలంలోని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

జయరావుకి ఘన నివాళి

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి మండలం చీమలమర్రి గ్రామంలో వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు స్వర్గీయ మాగులూరి జయరావు మూడో వర్ధంతి సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పమిడి వెంకటేశ్వర్లు పాల్గొని పూలమాలలతో ఘన నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ జయరావు పార్టీ కి స్టేషన్ సేవా గొప్పదని, ఆయన పార్టీ వ్యవహారాల్లో క్రియాశీలకంగా పని చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచికలపాడు ఎంపీటీసీ అత్యల అంకయ్య, మున్సిపల్ కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య, మాగులూరి వెలు గొండయ్య, మాగులూరి ప్రసాద్, బిన్నీ,దొరబాబు పాల్గొన్నారు.

మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా కృష్ణ

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండల మండల పరిషత్ నూతన ఉపాధ్యక్షునిగా పాటిబండ్ల కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యాడు. ఉపాధ్యక్ష పదవి ఎన్నిక ఎన్నికల ప్రత్యేక అధికారి వందర్ మెన్ ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. గతంలో మండల పరిషత్ అధ్యక్షునిగా కోట్ల సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షురాలిగా ఆళ్ల సుబ్బమ్మ ఎన్నిక అయ్యారు. కొన్నిరోజులు గడచిన తర్వాత అధ్యక్ష పదవికి కోట్ల సుబ్బారెడ్డి రాజీనామా చేయడం జరిగింది. కాళీ ఏర్పడిన అధ్యక్ష పదవికి ఎన్నిక నిర్వహించగా ఆళ్ల సుబ్బమ్మ ఎన్నిక కాబడింది.ఎన్నిక అయిన తర్వాత తన ఉపాధ్యక్ష పదవికి ఆళ్ల సుబ్బమ్మ రాజీనామా చేశారు. కాళిగా వున్న ఉపాధ్యక్ష పదవి ఎన్నికకు ప్రభుత్వం ఎన్నిక నిర్వహించాలని ఆదేశాలు జారీచేసింది. అందుకుగాను సోమవారం ఎన్నిక నిర్వహించగా ఎన్నికల సమయానికి ముందుగా వైపాలెం నియోజకవర్గం యమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, వైసిపి నాయకులు మేడపి ప్రాదేశిక సభ్యులు పాటిబండ్ల కృష్ణకు వైసిపి పార్టీ బీ ఫారం అందించడం జరిగింది. అనంతరం ఎన్నికలో మండలంలోని రాజుపాలెం, నడిగడ్డ, త్రిపురాంతకం 1 ప్రాదేశిక సభ్యులు తప్ప అందరు పాల్గొన్నారు. ఎన్నికలో ముడివేముల ప్రాదేశిక సభ్యులు సుబ్బారావు ఆమోదం తెలుపగ, ఎంపిపి, సోమేపల్లి ప్రాదేశిక సభ్యులు ఆళ్ల సుబ్బమ్మ బలపరచారు. అక్కడ వున్నా ఎవ్వరు అక్షేపన తెలుపక పోవడంతో కృష్ణను ఏకగ్రీవంగా ఎంపిక చేసారు. ఎన్నికల అధికారి వందర్ మెన్, ఎంపిడిఓ రాజ్ కుమార్ వారికి ఎన్నిక పత్రాన్ని అందించారు.

CHANGE OF NAME

I, Mallavarapu Seetharami Reddy, S/o. Mallavarapu Venkata Subbaiah (Old Name), R/o. D.No. 2-10-A Narasapuram Agaraharam, Prakasam District - 523272, A.P. Hence, In my Passport my father's name is wrongly mentioned as **Mallavarapu Venkata Subbaiah** (Old Name). His Correct name is **MALLAVARAPU VENKATA SUBBA REDDY** (New Name). Hereafter my father name is known & called as **MALLAVARAPU VENKATA SUBBA REDDY.**

muthoot HOUSING FINANCE

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : టిసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034, కార్పోరేట్ ఆఫీస్ : 12/ఎ 01, 13వ అంతస్తు, పరిణీ క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, ఇ-మెయిల్ ఐడి: authorised.officer@muthoot.com

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) కింద

ఇందుమూలంగా ఈ కింద పేర్కొనబడిన రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా... సంబంధిత నోటీసులు జారీ చేసిన వ తేదీ నుంచి 60 రోజుల్లోగా తాజా పర్చిన వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులతో పాటు కంపెనీకి బకాయి పడ్డ మొత్తాలను చెల్లించవలసిందిగా ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ("ఎంహెచ్ఎఫ్‌సిఎల్") అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువుకునే సెక్షన్ 13(12) కింద డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది. మీకు ప్రత్యామ్నాయ సర్వీసుగా నోటీసు యొక్క ఈ ప్రచురణ. రుణం తిరిగి చెల్లించేందుకు ఎంహెచ్ఎఫ్‌సిఎల్‌కు రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు)ల ద్వారా ఈ కింద పేర్కొన్న ఆస్తి(లు) హామీగా పెట్టబడినవి.

వ. నం.	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/ హామీదారు పేరు/రుణ ఖాతా సంఖ్య	ఎన్‌పీఏ తేదీ	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి మొత్తం
1	లోన్ ఎక్కౌంట్ నెం. MHFLCONCHI000005013594 1. బత్తుల సూర్యం 2. బందారు సుప్రియ	01 మే-2025	06-మే-2025	03-మే-2025 నాటికి రూ.7,34,722.04/- (ఏడు లక్షల ముప్పైనాలుగు వేల ఏడువందల ఇరవైరెండు రూపాయల నాలుగు పైసలు మాత్రమే)
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: బాపట్ల జిల్లా (పాత ప్రకాశం), మార్టూరు ఎస్ఆర్ఓ, మార్టూరు మండలం, బొబ్బేపల్లి గ్రామం, అసెస్‌మెంట్ నం.245, సర్వే నం.210, డోర్ నం.3-77 వద్ద 518 ఎస్ఎఫ్‌టి నిర్మిత ప్రదేశంతో నిర్మాణంలో ఉన్న ఆర్‌సిసి పైకప్పు భవనంతో పాటు 121 చదరపు గజాల విస్తీర్ణపు భూమి యొక్క ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: దాత యొక్క ఖాళీ స్థలం, పడమర: పదముత్తం పున్నయ్య ఖాళీ స్థలం. ఉత్తరం: రేకులగడ్డ పున్నయ్య ఖాళీ స్థలం, దక్షిణం: పంచాయతీబజార్			

పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీత, సహ-రుణగ్రహీత(లు) & హామీదారు(లు) ఎంహెచ్ఎఫ్‌సిఎల్‌కు బకాయి చెల్లించడంలో విఫలమైనట్లయితే పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తిని స్వాధీనం చేసుకునే హక్కు ఎంహెచ్ఎఫ్‌సిఎల్ కలిగియున్నది. మొత్తంగా రుణగ్రహీతల నష్టాలు, ఖర్చు మరియు బాధ్యతలపై చట్ట ప్రకారం కంపెనీకి అందుబాటులో ఉన్న అటువంటి ఇతర చర్యలను తీసుకోబడతాయి. ఎంహెచ్ఎఫ్‌సిఎల్ ముందస్తు అంగీకారం లేకుండా పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తి(లు)ని విక్రయం, లీజు ద్వారా లేదా మరో విధంగా బదలాయించడం మంచి సర్ఫేసీ చట్టం సెక్షన్ (13) లోని నిబంధనల కింద రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), & హామీదారు(లు)లను నిషేధించడమైనది.

ప్రదేశం: ప్రకాశం, తేదీ: 20 మే, 2025 సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

ఆర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-ఒంగోలు : 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చే ఆర్జీలపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాలులో నిర్వహించిన "మీ కోసం" కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు శ్రీ ఆర్.గోపాలకృష్ణతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వీటిని ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆమె ఆదేశించారు. మీ కోసం కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో అర్జీదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ప్రతి ఒక్క అర్జీపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వాటికి అర్థవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్జీలను నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితిల్లోనూ అర్జీలు పెండింగ్ ఉండరాదని అధికారులకు స్పష్టం చేశారు. అధికారులు ప్రతి రోజు లాగిన్ అయి ఆన్ లైన్ లో వచ్చిన వినతులను చూడాలని, రీ ఓపెన్ కేసులు రాకుండా చూడాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ బి.చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కుమార్, శ్రీధర్, వరకుమార్, డిప్యూటీ కలెక్టరు పార్థసారధి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మినీ మహానాడులో ఎమ్మెల్యే చదలవాడ

విశాలాంధ్ర - నరసరావు పేట : తెలుగువారి ఆరాధ్య దైవం స్వర్గీయనందమూరి తారక రామా రావు జయంతి ఉత్సవాల సంద ర్భంగా ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ నరసరావుపేట నియోజకవర్గం పట్టణంలోని భువనచంద్ర టౌన్ హాల్ లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మినీ మహానాడు కార్యక్రమన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు, రాష్ట్ర గ్రంథలయాల చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర టెక్నా లజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామ చంద్ర ప్రసాద్, మాజీ మునిసిపల్ చైర్మన్ సుబ్బరాయ గుప్తా పాల్గొన్నారు. ఎన్టీఆర్, స్వర్గీయ కోడెల శివప్రసాద్ రావు విగ్రహలకు పూల మాలల వేసి నివాళు లర్పించారు. ఈ నెల 27,28,28 తేదీలలో తెలుగుదేశం పార్టీ ప్రతి ష్ఠాత్మకంగా కడపలో నిర్వహించనున్న మహానాడు కార్యక్రమనికి నరసరావు పేట నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని చదలవాడ అరవింద బాబు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని రాష్ట్ర, జిల్లా, నియోజక వర్గ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అభిమానులు పాల్గొన్నారు.

ఓవర్ హెడ్ ట్యాంక్ శంకుస్థాపన

విశాలాంధ్ర -పెదకూర పాడు : అచ్చంపేట మండల పరిధిలోని తాళ్లచెరువు గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంక్ శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు దాహార్తి తీర్చేందుకు కలిసి కట్టుగా అభివృద్ధికి శ్రీకారం చుట్టాలని చెప్పారు.

ప్రభుత్వం కనికరం చూపకపోవటం దారుణం

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : ఎండ తీవ్రతకు వరుణ దేవుడు కరుణించాడు కానీ.. కమ్యూ నిటీ హెల్త్ ఆఫీసర్లు (సీహెచ్ఓలు)తమ వృత్తి పరంగా ఎదుర్కొంటున్న పలు సమస్యలపై గత 22 రోజులుగా చేస్తున్న నిరవ ధిక సమ్మెపై ప్రభుత్వం కనికరం చూపకపోవటం దారుణమని ఏపీ ఎంసీపీ గుంటూరు జిల్లా జనరల్ సెక్రెటరీ పల్లపాటి లింగరాజు, ట్రెజరర్ కె.సంధ్యలు ధ్వజమెత్తారు. వైద్య ఆరోగ్యశాఖ ఆరేళ్లుగా గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు అందిస్తున్న సీహెచ్ఓల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన నిరవ ధిక సమ్మె సోమవారంతో 22 రోజులకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్న సీహెచ్ఓల ఉద్యో గానికి ఆయుష్మాన్ భారత్ నిబంధనలు ప్రకారం భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్‌హెచ్ఎం ఉద్యోగులతో పాటు సమానంగా 23శాతం వేతన సవరణ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ నిరవధిక సమ్మెలో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు వనజ పాల్గొన్నారు.

నాటుసారా నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

కలెక్టర్ జె.వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : నాటుసారా తయారీ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులకు తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. బాపట్లను నాటు సారా రహిత జిల్లాగా తయారు చేయడానికి లైన్ డిపార్ట్మెంట్ అధికారులందరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. నాటుసారా నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం నవోదయం 2.0 అనే కార్యక్రమాన్ని తలపెట్టిందన్నారు. జిల్లాలో నాటుసారా నిర్మూలనపై ప్రొబిషన్ ఎక్సైజ్ అధికారులను ఆయన ఆరా తీశారు. నవోదయం 2.0 అమలుపై వారు తీసుకున్న చర్యలను జిల్లా కలెక్టర్‌కు ఎక్సైజ్ శాఖ అధికారులు వివరించారు. జిల్లాలో బాపట్ల, చీరాల, స్టువర్టుపురంలో ఎరుకుల కులం వారు ఎక్కువగా ఉన్నందున, అక్కడకు తనిఖీలకు వెళ్ళిన సమయంలో వారు ఎస్.టి యాక్ట్ ద్వారా కేసులు పెడతామని బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని వారు జిల్లా కలెక్టర్ వివరించారు. నాటుసారా నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో లైన్ డిపార్ట్మెంట్ల సహకారంతో గ్రామసభల ద్వారా, కళాజాతర్ల ద్వారా, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా, సోషల్ మీడియా ద్వారా, ప్రచార రథాల ద్వారా, కరపత్రాల ద్వారా ఇంటింటా ప్రచార కార్యక్రమం చేయాలన్నారు. నాటుసారా తయారీ, అమ్మకాలు, రవాణా విషయంలో మూడు విభాగాలకు సంబంధించి 16 గ్రామాలు సమస్యాత్మకంగా ఉన్నాయని ఎక్సైజ్ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. రాబోవు 15 రోజులలో జిల్లాలో నాటుసారా తయారు చేసే సమస్యత్మకమైనటువంటి 16 గ్రామాలలో విఆర్ఓ, పంచాయతీ సెక్రెటరీ,పోలీస్ సిబ్బందితో దాడులు నిర్వహించాలన్నారు.ప్రజలకు నాటు సారా తయారీ ద్వారా కలిగే నష్టాలను, పెనాల్టీలను వివరించి వారిలో భయం కలిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలో పోలీస్, ఎక్సైజ్ శాఖ,అటవీ శాఖ అధికారులు సమన్వయముతో పనిచేసి నాటుసారా నిర్మూలనకు కృషి చేయాలన్నారు. నాటుసారా తయారీ మానుకున్నట్లయితే వారికి జీవనోపాధులు మెరుగుపరచడానికి బ్యాంకు రుణాలు అందించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా మత్తు టాబ్లెట్లు, చాక్లెట్లు, లిక్విడ్ గంజాయి కనపడడానికి వీలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ విషయంలో ఏ స్థాయి అధికారి అయినా జోక్యం ఉంటే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా బెదిరింపు చర్యలకు పాల్పడితే వారిపై పిడి యాక్ట్‌కు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.డి-అడిక్షన్ సెంటర్లను తనిఖీ చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ విషయంలో రెడ్ క్రాస్ వారి సహాయ సహకారాలు అందించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, పిడి డిఆర్‌డి ఎ.శ్రీనివాసరావు , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నారాయణ బట్టు పాల్గొన్నారు.

దళిత విద్యార్థి జేమ్స్‌పై హత్యాయత్నం నిందితులను అరెస్టు చేయాలి

దళిత నేత నీలం నాగేంద్రరావు డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : హీరో మోహన్ బాబు విద్యానికేతన్ ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ చదువుతున్న దళిత విద్యార్థి జేమ్స్‌పై హత్యాయతనం చేసి మూత్రం తాగించిన అగ్రకుల రౌడీ గ్యాంగ్ ముఠాను అరెస్టు చేయాలని హోం మంత్రి అనిత ఈ అనాగరిక అగ్రకుల ఆటవిక రౌడీయిజంపై విచారణ జరిపించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు నీలం నాగేందర్ రావు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక కార్యాలయం వద్ద దళిత విద్యార్థి జేమ్స్ పై అగ్రకుల రౌడీ గ్యాంగ్ జరిపిన అమానుష ఘటనపై నిరసన తెలియజేశారు చిత్తూరు జిల్లా హీరో మోహన్ బాబుకి చెందిన విద్యానికేతన్ ఇంజనీరింగ్ కాలేజీలో మూడో సంవత్సరం చదువుతున్న జేమ్స్ అనే దళిత విద్యార్థిపై అదే కాలేజీకి చెందిన కొందరు అగ్రకుల విద్యార్థులు అగ్రకుల అహంకారంతో జేమ్స్‌ని అంబేద్కర్ కులం నా కొడకా అంటూ నానా రకాలుగా అవమానించారు. చాలా కాలంగా సాగుతున్న ఈ కుల అవమానాలని తట్టుకోలేక జేమ్స్ ఎదురు తిరిగాడన్నారు. అంతట అగ్రకుల విద్యార్థులు రౌడీ షీటర్ సాయి రూపేష్ మరియు చోటా బ్లడ్ గ్యాంగ్ ముఠాచే జేమ్స్ పై హత్యాయతనం చేశారన్నారు. అంతేగాక జేమ్స్ మూత్రాన్ని జేమ్స్ చాతే తాగించి అమానవీయమైన చర్యకు పాల్పడ్డారన్నారు. ఇంజనీరింగ్ కాలేజీలో దళిత విద్యార్థిపై ఇంత హేయమైన హత్యాయత్నం మూత్రం తాగించడం జరిగిన స్థానిక పోలీసులు సరిగ్గా స్పందించలేదన్నారు. దళిత విద్యార్థి జేమ్స్ పై హత్యాయతనానికి పాల్పడిన అగ్రకుల విద్యార్థులకు రౌడీ గ్యాంగులకు స్థానిక కూటమి నాయకుల అండ దండాలు ఉన్నాయి అన్నారు. అగ్రకుల రౌడీ గ్యాంగ్ కి గొడుగు పడుతున్న స్థానిక పచ్చ చొక్కా పోలీసుల వైఖరికి నిరసనగా తాను ఆత్మహత్య చేసుకుంటానని జేమ్స్ ప్రకటించడంతో స్థానిక తిరుపతి దళిత సంఘాల ఆందోళనతో ఎస్పీ స్పందించారన్నారు.

రూ.3.34 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - గుంటూరు కలెక్టరేట్ : గుం టూరు నగరంలో పార్టీలకతీతంగా అభివృద్ధి పను లు నిర్వహిస్తున్నామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ పరిధిలో రూ.3.34 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేయడానికి శంకుస్థాపన చేశామని తెలి పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 11, 12, 15, 17వ డివిజన్లలో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు నిర్మించుటకు తూర్పు నియోజక వర్గ శాసనసభ్యులు నసీర్ అహ్మద్‌తో కలిసి సోమ వారం మేయర్ శంకు స్థాపన చేశారు. ఈ సంద ర్భంగా మేయర్ మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతి నిధుల ప్రతిపాదనలతో గుంటూరు తూర్పు నియోజ కవర్గ పరిధిలోని 11, 12, 15, 17 డివిజన్లలో రూ.3.34 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు నిర్వ హించుటకు శంకుస్థాపన చేశామన్నారు. గుం టూరు నగరంతో పాటు నగరంలో విలీన గ్రామాల్లో కూడా అభివృద్ధి పనులు పార్టీలకతీతంగా ప్రాధాన్య తా క్రమంలో నిర్వహించుటకు చర్యలు తీసుకున్నా మన్నారు. నగరాభి వృద్ధికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక ప్రజాప్రతి నిధులను కలుపుకొని వెళ్తామని, వారి అభిప్రా యాల మేరకు అభివృద్ధి పనులు నిర్వ హిస్తామని తెలియచేశారు. తూర్పు ఎమ్మెల్యే మాట్లా డుతూ వర్షం పడినపుడు తూర్పు నియోజకవర్గం లోని పట్నంబజారు నుంచి పీకలవాగు వరకు వర్షపు నీరు కాలువల్లోకి వెళ్ళకుండా రోడ్లపై నిలబ డుట వలన స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని, ప్రస్తుతం హిమని వద్ద నిర్మిస్తున్న డ్రైన్స్ వలన వర్షపు నీరు నేరుగా పీకల వాగులోకి వెళ్తుతా యని చెప్పారు. అంతేకాక తూర్పు నియోజకవర్గం లోని శివారు కాలనీలలో నూతనంగా డ్రైన్లు, రోడ్లు నిర్మించుటకు శంకుస్థాపనలు చేస్తున్నామన్నారు. తాగునీటి, పారిశుధ్య సమస్యలు లేకుండా నగర పాలక సంస్థ అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజీల, నగరపాలక సంస్థ ఈఈ సుందరరామిరెడ్డి పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

- రేపల్లె వైసీపీ సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్

విశాలాంధ్ర-చెరుకుపల్లి : కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సర కాలం గడుస్తున్నప్పటికీ ఇంత వరకు ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని రేపల్లె నియో జకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వ యకర్త డాక్టర్ ఈవూరు గణేష్ అన్నారు. సోమవారం క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ చేనేత విభాగం నాయకులతో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు జరిపించాలన్నారు. చేనేత కార్మికులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ హామీని కాగితాలకే పరిమితం చేయకుండా అమలు చేయాలన్నారు. చేనేతపై జిఎస్టిని ఎత్తివేయాలన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో అమలు చేసిన నేతన్న నేస్తం పథకాన్ని తిరిగి అమలు చేసి కార్మికులను ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. చేనేత కార్మికులకు సంక్షేమ పథ కాలు అయినా నూలు పై రిబేటు, సబ్సిడీ, పావలా వడ్డీ లాంటి పథకాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. గతంలో ఉన్న బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు. ఆప్కో పాలకవర్గాన్ని ఏర్పాటు చేసి సంస్థను బలోపేతం చేయా లన్నారు. చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల వైఎస్ఆర్సిపి చేనేత విభాగం అధ్యక్షుడు వంగర భాను ప్రసాద్, రేపల్లె నియోజక వర్గం చేనేత విభాగం అధ్యక్షుడు కందుల సురేష్ బాబు, రాష్ట్ర వైఎస్ఆర్సిపి చేనేత విభాగం కార్యదర్శి పట్టం శ్రీనివాసరావు, మండల చేనేత విభాగం అధ్యక్షులు సంగాబత్తిని సూర్యనారా యణ, వంగర వెంకటేశ్వర్లు, లీలా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ వెంకటమురళిని సత్కరించిన చార్వాక

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాష్ట్రంలో బాపట్ల జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపిన జిల్లా కలెక్టర్ జె. వెంకటేష్ మురళిని అంటరాని తన నిర్ములనా పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జి.చార్వాక ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శీలం రోజన్‌బాబు, మంచాల ఆనంద బాబు, దాసి నాగేశ్వరరావు,చంటిబాబు, సాల్మన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతుల గ్రామ సభ

విశాలాంధ్ర-జెపంగులూరు : మండలంలోని రేణింగ వరం గ్రామంలో సోమ వారం కౌలు రైతులకు గ్రామ సభ నిర్వహించారు. ఈ సభకు పంగులూరు మండల తహసీల్దార్ పి.సింగారావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కౌలు రైతు గుర్తింపు కార్డు తీసుకోవడం వల్ల ప్రభుత్వం రైతులకు అందించే సంక్షేమ పథ కాలు వీరికి కూడా వర్తిస్తాయన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు, విత్తనాలు తదితర సౌకర్యాలు పొందే అవకాశం ఉందన్నారు. గుర్తింపు కార్డు తీసుకోవలసిన రైతులు గ్రామ వీఆర్వోను, గ్రామ వ్యవసాయ సహాయకులను కలిసి సంబంధిత ధ్రువీకరణ పత్రాలు అందజేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి సీసీఆర్ కార్డుల వల్ల కలుగు ఉపయోగాలు తెలిపారు. ఈ సమావేశంలో రేణింగవరం గ్రామ రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

ఓటర్ల లిస్టుపై రాజకీయ పార్టీలకు ఆర్డీవో సూచనలు

విశాలాంధ్ర-చీరాల రూరల్ : చీరాల తహశీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆర్డీవో టి. చంద్రశేఖర్‌నాయుడు సమావేశం నిర్వహించారు. కొత్తఓటర్లు చేర్పులు, చనిపోయిన ఓటర్ల తొలగింపు ప్రక్రియ, ఓటర్ల లిస్టులో మార్పులు చేర్పులు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ ప్రక్రియ బూత్ లెవెల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో జరుగుతుందని, ప్రతి రాజకీయ పార్టీ బూతు ఏజెంట్లని నియమించుకోవాలని వారి ద్వారా ఈ ప్రక్రియను పర్యవేక్షించాలని సూచించారు. బూతుల వారీగా ఏజెంట్ల లిస్టు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో చీరాల, వేటపాలెం మండలాల తహసీ ల్దార్లు కె గోపీకృష్ణ, పార్వతి, సుశీల దేవి, మున్సిపాలిటీ అధికారులు శ్రీనివా సులు, భాజపా నుండి మేడికొండ భరణీరావు, జనసేన పార్టీ నుండి గూడూరు శివరాం ప్రసాద్, ఉగిరాల మార్కండేయులు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో భూసారం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలం తోటవారిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో ప్రకృతి వ్యవసాయం ద్వారా భూసారం పెంచేందుకు పిఎండిఎస్ విధానాన్ని రైతులకు వివరించారు. 18 రకాల చిరుధాన్యాలు విత్తనాలు బీజామృతం ద్వారా శుద్ధిచేసి స్వరూప అనే మహిళా రైతు పొలంలో విత్తనాలను చల్లారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవ సాయ డివిజన్ అధికారి భారతి మాట్లాడుతూ విత్తనాలు కొంతమేర పెరిగాక భూమిలో కలియదున్నాలన్నారు. వర్షాలు పడుతున్న ప్రస్తుత తరుణం విత్త నాలు చల్లుటకు అనువైన సమయమ న్నారు. ఇది నాలుగు ట్రాక్టర్ల పశువుల ఎరువుతో సమానం అన్నారు. రైతులందరూ ఈ విధానాన్ని పాటించవలసినదిగా కోరారు. ప్రకృతి వ్యవసాయం వారిని సంప్రదించి సలహాలు సూచనలు పాటించాలని అన్నారు. చీరాల మాజీ వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి, గండూరి వెంకటరావు, ప్రకృతి వ్యవసాయం ఐసిఆర్‌పిలు కవిత, స్వరూప, పావని, నాగలక్ష్మి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాకతీయ ఫౌండేషన్ వార్షికోత్సవం



విశాలాంధ్ర-జె పంగులూరు : కాకతీయ ఫౌండేషన్ తన తొలి వార్షికోత్సవాన్ని జె పంగులూరు గ్రామంలో ఎంతో ఘనంగా నిర్వహించింది. ఈ వేడుకలు గ్రామ ప్రజల సందడితో ఆత్మీయ సాన్నిహిత్యంతో సజీవంగా సాగాయి. ఫౌండేషన్ ప్రారంభించిన లక్ష్యాలను సమీక్షించుకుంటూ, పలు సేవా కార్యక్ర మాలు, విద్యా సహాయాలు, సాంస్కృతిక కార్యకలాపాలు ఫౌండేషన్ స్ఫూర్తిగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 1కె డొనేషన్ క్లబ్ చైర్మన్ పాడిబండ్ల వెంకటేశ్వర్లు, ఒంగోలు కమ్మ సంఘం సభ్యులు మండవ సుబ్బారావు, నంబూరి శ్రీరాములు, అంగలకుర్తి నరసింహం (ఎగ్జిక్యూటివ్ మెంబర్), కాకతీయ విద్యా ట్రస్ట్ నుంచి వెంకయ్య చౌదరి హజరై ప్రసంగించారు. గ్రామ ప్రముఖులు రాయిని రామారావు, డాక్టర్ బత్తుల వీరనారాయణ, చిలుకూరి వీరరఘువయ్య, మేడసుబ్బారావు, బాచినచౌదరిబాబు, దొప్పలపూడి శ్రీనివాసరావు తదితరులు యువతలో ప్రోత్సాహంగా ప్రసంగించారు. చిలుకూరి శ్రీధర్ బాచిన శ్రీనివాసరావు (నడ్డోరి) పర్యవేక్షణలో నిర్వహించారు. ఫౌండేషన్ నిర్వహిస్తున్న కాకతీయ కిచెన్ ప్రాజెక్టుకోసం పెద్దలు, దాతలు తమఆర్థిక సాయాన్ని అందజేశారు. బాచిన రత్నకుమారి, రాయిని రామారావు, పాడిబండ్ల శంకరరావు, వెంకయ్యచౌదరి, ప్రొఫెసర్ బి. వీరనారాయణలను సన్మానించారు.

వార్డుల్లో తాగునీరు అందించాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పురప్రజలకు తాగునీరు అందించే విషయంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యారని 11వ వార్డు ఇన్‌ఛార్జ్ బహుజన సమాజ్‌పార్టీ నియోజవర్గ మహిళ నాయకురాలు పాలపర్తి సంతమ్మ అన్నారు. తాగునీరు అందక పురప్రజలు ఇబ్బంది పడుతుంటే మున్సిపల్ అధికారులు స్పందించడం లేదన్నారు. మున్సిపల్ అధికారులు ఒకపక్క ఎండ తీవ్రతలకు దాహం అని ప్రజలు అల్లాడుతుంటే మున్సిపాలిటీ అధికారులు నిర్లక్ష్యంతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. సంబంధిత అధికారులు స్పందించి ప్రజలకు సక్రమంగా మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

కూటమి ప్రభుత్వం వచ్చాక దళితులకు రక్షణ కరువు

- బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గుదే రాజారావు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో దళితులకు రక్షణ కరువైందని పిఠాపురం ఘటన మరువక ముందే తిరుపతి జిల్లా చంద్రగిరిలో దళిత విద్యార్థి జేమ్స్‌ను దారుణంగా కొట్టి మూత్రం తాగించిన యశ్వంత్ నాయుడును అతని స్నేహితులను కఠినంగా శిక్షంచాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుదే రాజారావు ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుడిగా పుట్టడమే శాపంగా మారిందని సీనియర్ అనే గౌరవం కూడా లేకుండా తరచూ కులం పేరుతో దూషిస్తున్న జూనియర్స్ అది తగదని చెప్పడమే అతనికి పాపమై అయిందన్నారు. దళిత విద్యార్థి జేమ్స్‌ను కొట్టిన సంఘటనలో యశ్వంత్ నాయుడు రౌడీషీటర్లు రూపేష్, చోటాబ్లేడ్, కిరణ్, జగ్గు, నానీలను వెంటనే అరెస్టు చేయాలని బహుజన సమాజ్ పార్టీ తరుపున డిమాండ్ చేశారు. యశ్వంత్ నాయుడు కక్షపెంచుకొని రౌడీషీటర్లు తో కలిసి జేమ్స్‌ను కారులో బలవంతంగా ఎక్కించుకుని కులం పేరుతో దూషిస్తూ ఇనుపరాట్లతో హాకీ స్టిక్స్‌తో ఇష్టం వచ్చినట్లు కొట్టడమే కాకుండా మూత్రం పోసి తాగించి అరవకుండా నోట్లో డ్రాయర్ కుక్కి తిరుచానూరు, సమీపంలో ఓ లాడ్జిలో గదిలో చేతులు కాళ్లు కట్టేసి బంధించి రెండు రోజులు లాడ్జి యజమానితో పాటు అందరూ మరోమారు దాడి చేసి ముఖంపై మూత్రం పోసి కత్తితో పొడవడానికి ప్రయత్నించగా కొంతమంది అక్కడికి రావడంతో నిందితులు అక్కడ నుండి పారిపోగా జేమ్స్ అపస్మారక స్థితిలో ఉండగా అక్కడికి వచ్చిన వారు కట్లు విప్పి ఆస్పత్రికి తరలించగా స్పృహ వచ్చిన తర్వాత తిరుచానూరు పోలీస్ స్టేషన్ వెళ్లి జరిగిన విషయం పోలీసులకు వివరించి ఫిర్యాదు చేస్తే పోలీసులు ఫిర్యాదు తీసుకోకపోగా యశ్వంత్ నాయుడు పై కేసు కట్టేంత ధైర్యం మాకు లేదని నిస్సిగ్గుగా చెప్పడం సిగ్గుచేటు అన్నారు. బాధ్యత రహితముగా వ్యవహరించి నిందితులకు సహకరించిన పోలీసులను సస్పెండ్ చేసి జేమ్స్ చెప్పిన పేర్లతో ఫిర్యాదు తీసుకుని నిందితులను వెంటనే అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు, కిడ్నాప్ కేసు, అటెంప్ట్ మర్డర్ కేసు నమోదు చేసి నిందితులను శిక్షించాలని డిమాండ్ చేశారు.

పీఎం సూర్యఘర్‌ను సద్వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం ను గృహ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఎన్. నాగలక్ష్మి అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ ప్యానల్స్ నిర్మించుకోవడం ద్వారా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందవచ్చని చెప్పారు. 3 కేవీ సోలార్ యూనిట్ల కొరకు యూనిట్ కాస్ట్ రూ.2,10,000 ఉంటుందని దానిలో లబ్ధిదారుని వాటా రూ.20 వేలు, సబ్సిడీ రూ.78 వేలు, బ్యాంకు లోను రూ.1,12,000 ఇస్తారని తెలిపారు. సోలార్ రూఫ్ టాప్ ప్యానల్స్ నిర్మించుకున్నాలనే వారు తమ కరెంట్ బిల్లు, ఇంటి పన్ను రసీదు, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ పాస్ బుక్ లతో గ్రామ సచివాలయాల్లో లేదా నెట్ సెంటర్ల వద్ద ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.సోలార్ ప్యానల్స్ ను విద్యుత్ శాఖ వారు ఇన్ స్టాల్ చేస్తారని చెప్పారు.మరిన్ని వివరాలకు సెల్ : 9493174273ను సంప్రదించాలని సూచించారు.ఈఓపీఆర్డీ ఎం.రవిశంకర్, ఏపీఎం డి.మస్తాన్‌రావు పాల్గొన్నారు.

లైబ్రరీలో చదవడం మాకిష్టం

విశాలాంధ్ర - సంతమాగులూరు : సంతమాగులూరు శాఖ గ్రంథాలయంలో చదవడంమాకిష్టం అంటూ పిల్లలు తమ అభిరుచిని వ్యక్తం చేస్తున్నారు. సోమవారం గ్రంథ పాలకుడు బాదం విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన వేసవి విజ్ఞాన శిబిరంలో 22 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యుత్ శాఖ లైన్ మెన్ హరికుమార్ మాట్లాడుతూ లైబ్రరీలో ఉన్న సందేశాత్మక పుస్తకాలు చదవడం, అలవర్చుకోవాలని సూచించారు.

వివాహ వేడుకలో అనిల్ రావిపూడి

విశాలాంధ్ర - యద్దనపూడి : ప్రముఖ సినీ డైరెక్టర్ అనిల్ రావిపూడి తమ స్వగ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త కరణం పట్టాభి సీతా రామా రావు కుమారుడు రంగ ఋషి కేశవ్ , వర్షినిల వివాహ రిసెప్షన్‌కి తన తల్లి దండ్రులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో పెరవలి రాఘవరావు, కోటిరావు, కరణం వెంకట కోటేశ్వరరావు, జవహర్ బాబు,చల్లగుండ్ల బసవయ్య, చందు, రంజిత్, బాబి, రావిపూడి బ్రహ్మయ్య, కరణం శ్రీనివాసరావు,కే జీవన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఏల్చూరులో ఆదర్శ రైతులకు సన్మానం

విశాలాంధ్ర - సంతమాగులూరు : ప్రకృతి వ్యవసాయ రంగంలో విశేషంగా రాణిస్తున్న రైతులకు అభినందనలు వెల్లువెత్తుతు న్నాయి. సోమవారం ఆ శాఖ ఏల్చూరు యూనిట్ పరిధిలోని ఏల్చూరు-7లో వీఏవి విప్పల ప్రశాంతి అధ్యక్షతన పీఎండీఏస్ పద్ధతి, ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లపై రైతులకు అవగాహన కల్పించారు. డీఎంఎల్టీ దిండు సుబ్బారావు అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ.. కిచెన్ గార్డెన్, అగ్రిడే, ఏటీఎం మోడల్ పై వివరించారు. అనంతరం ఆదర్శ రైతులు విప్పల వెంకట నారాయణరెడ్డి, బైరెడ్డి రఘులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా మణికంఠ గ్రామ సంఘం వీఓఏ రమణమ్మ ఆధ్వర్యంలో ఉత్తమ రైతులు షేక్.ముస్తఫా (రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్) షేక్. మస్తానయ్యలను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ శాఖ ఎల్2బొగ్గుల అంజిరెడ్డి, ఐసీఆర్పీ సయ్యద్ నాగూర్ వలి పాల్గొన్నారు.

మహిళకు అస్వస్థత..

తక్షణం స్పందించిన హైవే మొబైల్ పోలీస్

విశాలాంధ్ర - మార్టూరు : జాతీయ రహదారిపై ఆకస్మి కంగా అస్వస్థతకు గురైన ఓ ప్రయాణికురాలిని హైవే మొబైల్ పోలీస్ సకాలంలో స్పందించి ఆసుపత్రిలో చేర్పిన సంఘటన సోమ వారం ఉదయం బొల్లాపల్లి టోల్గేట్ వద్ద జరిగింది. మొబైల్ సిబ్బంది రవి వివరాలు ఇలా ఉన్నాయి. ఒంగోలు వైపు నుండి నూజివీడు వైపుకారులో వెళుతున్న ఓ కుటుంబం బొల్లాపల్లి టోల్గేట్ వద్ద కాలకృత్యాలు తీర్చుకోవడం కోసం ఆగింది. ఈ క్రమంలో కారులోని ఓ మహిళకు అకస్మాత్తుగా ఫిట్స్ వచ్చి తీవ్ర అనారోగ్యానికి గురైన విషయం గమనించిన హైవే మొబైల్ సిబ్బంది తక్ష ణమే ఆమెను తమ వాహనంలో చిలకలూరిపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. సకాలంలో స్పందించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న మహిళను కాపాడినందుకు ఆమె బంధువులు హైవే మొబైల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

గ్రానైట్ క్వారీలో వ్యక్తి మృతిపై కేసు నమోదు

విశాలాంధ్ర -సంతమాగులూరు : ఓ గ్రానైట్ క్వారీలో పని కోసం ట్రాక్టర్ లో వెళ్తూ ప్రమాదవశాత్తు ఇంజన్ బోల్తాపడి ఒకరు దుర్మరణం చెందగా, మరో నలుగురికి గాయాలైన సంఘటన ఆది వారం రాత్రి జరిగింది. ఈ ప్రమాదంపై సంతమాగులూరు పోలీసులు సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై పట్టాభి రామయ్య చెప్పారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. ఈనెల 18న రాత్రి 7గంటల ప్రాంతంలో మండలంలోని సజ్జా పురం సమీపంలో ఉన్న తిరుమల సాయిచంద్ర గ్రానైట్ క్వారీ వద్దకు ఐదుగురు కార్మికులు పని నిమిత్తం ట్రాక్టర్ నడుపుతూ కొండ వద్దకు చేరుకున్నారు. తమిళనాడుకు చెందిన డ్రైవర్ ఇలుమలై నాగరాజు(44) ట్రాక్టర్ నడుపుతుండగా ఒక్కసారిగా అదుపుతప్పి బోల్తా కొట్టింది. నాగరాజు ఇంజిన్ కిందపడి తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మిగిలిన నలుగురు అప్రమత్తమై పక్కకు దూకడంతో ప్రాణాపాయం తప్పింది. స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ఘటనపై ఇలుమలై అజిత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నిబద్ధతగల కార్యకర్తలు టీడీపీ సొంతం

- ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

విశాలాంధ్ర-వేమూరు : నిబద్ధత కలిగిన కార్య కర్తలు ఉన్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనని పార్టీలో ప్రతి కార్యకర్తకు తన గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలియజేశారు. సోమవారం స్థానిక ఎన్టీఆర్ పుర వేదిక వద్ద నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ స్వర్గీయ అన్న నంద మూరి తారక రామారావు ఆలోచన విధానంతో స్థాపించబడిన టీడీపీ పార్టీ చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. పార్టీ ఏర్పడినప్పటి నుంచి ఎక్కువ సార్లు అధికారంలో ఉన్న ఏకైక పార్టీ టీడీపీ మాత్రమేనన్నారు. అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ మళ్లీ అధికారంలోకి రాగలిగే విధంగా పార్టీ కార్యకర్తలు ముందుకు నడిపిస్తున్నా రని పేర్కొన్నారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టు కుని అడ్డగోలుగా సంపాదించిన జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రం విడిపోయిన తర్వాత అధికారంలోకి రావాలని తల్లి చెల్లి కుటుంబం మొత్తం ప్రచారం చేసిన విడిపోయిన ఆంధ్ర ప్రదేశ్ తిరిగి అభివృద్ధి చెందాలంటే చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని ఆనాడు రాష్ట్ర ప్రజల గ్రహించి అధికారం ఇచ్చిన విధానాన్ని ఆయన గుర్తు చేశారు. అదే రీతిలో పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభించే విధంగా యువ నాయకుడు లోకేష్ నాయకత్వంలో టీడీపీ పార్టీ రూపుదిద్దుకుంటుంద న్నారు. ఈనెల 28న జరిగే మహానాడు కార్యక్రమా నికి పార్టీ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆనందబాబు విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా పుర వేదిక వద్దకు చేరుకుని ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసిన నివాళులర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు వంగ సాంబిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ముమ్మినేని వెంకటసుబ్బయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి పూర్ణ కుమారి, కొల్లూరు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

గంగా పార్వతీ సమేత మల్లేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర - ఇంకొల్లు : మండలంలోని నాగండ్లలో గ్రామంలో రూ. 2.20 కోట్లతో పునఃనిర్మించిన గంగా పార్వతీ సమేత మల్లేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో గౌరవ అతిథిగా పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు, ముఖ్య అతిథిగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, విశిష్ట అతిథిగా బాచిన చెంచు గరటయ్య పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిం చారు. గంగా పార్వతి సమేత మల్లేశ్వర స్వామి ఆలయంలో నూతన విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా జరిగింది. పూనూరు గ్రామానికి చెందిన సర్వదేవతా ప్రతిష్టాచార్యులు, ప్రధాన అధ్వర్యులు, శతాధిక ప్రతిష్టాచార్యులు బ్రహ్మశ్రీ మూలంరాజు రాజ్కుమార్ శర్మ గత ఐదు రోజుల నుంచి ప్రతిష్ఠ కార్యక్రమానికి సంబంధించి హోమాలు, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. 18వ శతాబ్దంలో నిర్మించిన ఆలయం శిథి లావస్థకు చేరటంతో రూ. 2.20 కోట్ల వ్యయంతో నూతనంగా ఆలయం నిర్మిం చారు. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చొరవ తో దేవాదాయశాఖ రూ.40లక్షలు సీజీ ఎఫ్ నిధులు సమకూర్చగా మిగిలిన మొత్తం గ్రామస్థులు, దాతలు అందజేశారు. ఆలయంలో ప్రతిష్ఠించే విగ్రహాలను రూ.12లక్షల వ్యయంతో మహబలి పురంలో తయారు చేయించారు. నిర్మాణ పనులను వీరగంధం శ్రీనివాస్, కట్టా వీరనారా యణ, చెరుకూరి రమేష్ బాబు, హరిబాబు పర్యవేక్షించారు. పరిసర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రతిష్ఠ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

విభిన్న ప్రతిభావంతులైన పిల్లల వివరాలు తెలపండి

- ఎంఈవోలు కోటేశ్వరరావు, దినేష్ కుమార్

విశాలాంధ్ర -సంతమాగులూరు : మీలో ఎవరికైనా విభిన్న ప్రతిభా వంతుల వివరాలు తెలిస్తే మాకు సమాచారం ఇవ్వాలని సంతమాగు లూరు ఎంఈవోలు వి.కోటేశ్వర రావు, డి.దినేష్ కుమార్ మండల ప్రజలను కోరారు. సోమవారం సమగ్ర శిక్ష, బాపట్ల వారి ఆదేశాలు మేరకు విభిన్న ప్రతిభావంతులైన పిల్లల గుర్తింపు కార్యక్రమం చేపట్టారు. ఈనెల 13 నుంచి జూన్ 9వ తేదీ వరకు జరుగుతుందని ఎంఈవో తెలిపారు. ఇప్పటికే ఐఈఆర్పీలు ఫిలిప్ రెడ్డి, కోటేశ్వరరావు మండలంలో కొంతమంది పిల్లలను గుర్తించినట్లు చెప్పారు. కాపూరి మనస్విని (సంతమాగులూరు), అద్దంకి శ్రీ వెంకట్, షేక్.నఫియా (పుట్టావారిపాలెం) విద్యార్థులను సంతమాగులూరులోని భవితా కేంద్రంలో చేర్పించి, వారి మానసిక ఎదుగుదలకు సహకరించాలని తల్లిదండ్రులకు తెలియజేసినట్లు చెప్పారు. ఈ సెంటర్ ద్వారా పిల్లలకు రవాణా భత్యం, ఎస్కార్ట్, హెూమ్ బేస్డ్ అలెవెన్సులతో బాలికలకు స్టైఫండ్, ఫిజియోథెరపి, అవసరమైన వారికి ట్రైసైకిళ్లు, వీల్ చైర్స్, వినికిడి యంత్రం, శస్త్రచికిత్స వంటి సౌకర్యాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. గతేడాది రూ. 1.90లక్షల ఉపకార వేతనాలు తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాలకు జమ చేసినట్టు ఎంఈవో తెలిపారు. అదేవిధంగా 2025 పదో తరగతి పరీక్షలలో ఐదుగురు విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని చెప్పారు. గుండపనేని రాకేష్ కుమార్(361), మంద వెంకటేష్(350), జొన్నలగడ్డ సుమంత్(291), షేక్.వైయ్యకంటి ఖాదర్ బాషా(240) మార్కులతో రాణించారని వివరించారు. ఈసందర్భంగా విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి

విశాలాంధ్ర - రేపల్లె : సీపీఎం అగ్రనేత,దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాత, కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సభ జరిగింది. సోమవారం రేపల్లె సీపీఎం కార్యాలయంలో పుట్టగుంట ఆదినారాయణ కుటుంబ సభ్యులు సుందరయ్య చిత్రపటానికి సీపీఎం సీనియర్ నాయకులు జి.దానియేలు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆనతరం సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సీహెచ్.మణిలాల్ మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాతగా ఆంధ్రరాష్ట్ర శాసనసభ నేతగా, పార్లమెంట్ నేతగా ప్రజాసమస్యలపై స్పష్టమైన అవగాహనతో ఉండి రాజకీయాలలో ప్రజా ప్రతినిధిగా సమస్యలపై పూర్తి అవగాహన కలిగినా నేత,స్వాతంత్ర సమర యోధుడిగా పోరాటాలో ముందుండి నడిచారన్నారు.అంటరానితనంపై దళితులతో సంపక్తి భోజనాలు ఏర్పాటు చేయడం,ప్రజాప్రతినిధిగా సైకిల్ మీద పార్లమెంటుకి వెళ్ళినా నిరాడంబరంగా జీవించినా మహోన్నతవ్యక్తి సుందరయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం,ప్రజా సంఘాలు నేతలు వై.కిషోర్, కె.అశ్విరాథం, కె.సాయిప్రసాద్, కెవి. లక్ష్మణరావు, ఎం.వెంకటేశ్వరరావు, కె.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

బుద్ధుని విగ్రహంతో కూడిన పార్కును నిర్మించాలి

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె మండలం పెనుమూడి గ్రామంలో నాలుగు రహదారుల కూడలి ప్రాంతంలో ఉన్న చెక్ పోస్ట్ ఎదుట జాతీయ రహదారి ప్రక్కన పాత ఆర్అండ్‌బి రోడ్డుకు మధ్యలో ఉన్న 40 సెంట్లు లోతట్టు ప్రాంతాన్ని మెరక చేసి అక్కడ 50 అడుగుల గౌతమ బుద్ధుని విగ్రహంతో కూడిన పార్కును ఏర్పాటు చేయాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు పర్రే కోటయ్య రేపల్లె అసెంబ్లీ ఇన్ఛార్జి బుద్ధిష్ట్ దోవా రమేష్ రాంజీలు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళికి వినతి పత్రాన్ని అందజేశారు. పెనుమూడి - పులిగడ్డ వారధికి అభిముఖంగా ఆ ప్రాంతంలో బుద్ధిని విగ్రహాన్ని నెలకొల్పి పార్కు నిర్మాణం జరిపితే రేపల్లె నియోజకవర్గంలో పెనుమూడి పర్యాటక ప్రదేశంగా మారుతుందని తెలిపారు. బాపట్ల కృష్ణా జిల్లాలకు అనుసంధానంగా కృష్ణా నదిపై ఉన్న పెనుమూడి పులిగడ్డ వారధికి ఈ విగ్రహం మరింత శోభనీయతను తీసుకొస్తుందని కలెక్టర్‌కు వివరించారు. అర్జీని పరిశీలించిన కలెక్టర్ రేపల్లె ఆర్డీఓ జిల్లా పర్యాటక శాఖ అధికారులు పెనుమూడిలో సదరు స్థలాన్ని పరిశీలించి రిపోర్టును అందజేయాలని ఆదేశించినట్లు తెలియజేశారు.

చదరంగంతో మేధో శక్తి



విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్ద లూరు నగర పంచాయతీ పరిధి లోని గ్రంథాలయశాఖ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా సోమ వారం విద్యార్థిని విద్యార్థులకు చదరంగ పోటీలు మరియు కథలు చదివించటం కథలు వినిపించటం దేశ నాయకుల గురించి వివరించారు. ఈ సందర్భంగా గ్రంథ పాలకురాలు ప్రసన్న కుమారి మాట్లాడుతూ చదరంగం ద్వారా మేధోశక్తి పెంపొందిం చుకోవచ్చు అన్నారు. వేసవి శిక్షణ శిక్షకులు రామిరెడ్డి విశ్రాంత ఉపాధ్యాయులు నిత్య సాయి యువ ప్రగతి పథం వ్యవస్థాపక అధ్యక్షులు ఫరూఖ్ పాల్గొన్నారు.

నూతన రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : రేషన్ కార్డుల్లో సభ్యుల చేర్పులు, మార్పులు నూతన కార్డుల కోసం అన్ని సచివాల యాల్లో దరఖాస్తుల స్వీకరణ జరుగు తుందని పుల్లల చెరువు తహసీల్దార్ వెంకటేశ్వర రావు తెలిపారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. 5 సంవత్సరాలు దాటిన పిల్లలందరికీ ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేట్ తప్పనిసరని ఆయన తెలి పారు. జూన్ 7 వరకూ ఈ ప్రక్రియ ఉంటుందన్నారు. కార్డుదారులు ఈ అవ కాశం సద్వినియోగం చేసుకొని నూతన కార్డులు పొందాలని తెలిపారు.

నిరుద్యోగ మహిళలకు వృత్తి కోర్సులపై శిక్షణ

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోనిఎండ్లూరు డొంక వద్దగల ఎన్టీఆర్ మహిళ ప్రాంగణము నందు స్వయం ఉపాధి వృత్తికోర్సులను మహిళ ప్రాంగణ మేనేజర్ వై అంజమ్మ ప్రారంభిస్తున్నట్లు సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. మహిళలకు ఈ శిక్షణలో బ్యూటిషన్ మగ్గం వర్క్ హ్యాండ్ ఎంబ్రాయిడింగ్ ఫ్యాబ్రిక్ కట్టర్ కోర్సులను అందించటం జరుగుతుందని ఈ శిక్షణ రెండు నుండి మూడు నెలల పాటు జరుగుతుందని అన్నారు. 18 ఏళ్ల నుండి 45 సంవత్సరాల మహిళలు అర్హులని ఆసక్తి కలిగిన వారు తమ వెంట రెండు పాస్ ఫోటోలు ఆధార్ కార్డు తీసుకొని మహిళ ప్రాంగణంలో కలవాలని అన్నారు. పూర్తి వివరాలు కొరకు ఈ క్రింది ఫోన్ నెంబర్ సంప్రదించవలసినదిగ కోరారు. 8333921346.

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మూడు అర్జీలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : స్థానిక తహసిల్దార్ కార్యాలయ ంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మూడు అర్జీలు అందాయని తహసీల్దార్ ఎల్ లక్ష్మీనారాయణ తెలిపారు. అందులో రెండు అర్జీలు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని, మరొకటి ఇంటి స్థలం మంజూరు చేయాలని అర్జీలు అందినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ఆర్ శ్రీకాంత్, మండల సర్వేయర్ సిహెచ్ కోటంరాజు, ఎంఆర్ఐ పీవీఎస్ ఆర్ మూర్తి, సీనియర్ అసిస్టెంట్ పోగుల శేషగిరిరావు, జూనియర్ అసిస్టెంట్ వాటుపల్లి కృష్ణ ప్రసాద్, వీఆర్వోలు పాల్గొన్నారు.

శ్రీ పొట్టి శ్రీరాములు డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

విశాలాంధ్ర-దర్శి : దర్శి పొట్టి శ్రీరాములు డిగ్రీ కళాశాలలోమే 24తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ పొదిలి పెద్దిరాజు తెలిపారు. 15 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొంటున్నాయని ప్రకాశం జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులు ఇంటర్మీడియట్ నుంచి పీజీ వరకు 19 నుంచి 28 ఏళ్ల మధ్య వయస్సు గల వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్, విజయవాడ, ప్రకాశం జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం మరియు శ్రీ పొట్టి శ్రీరాములు డిగ్రీ కళాశాల, దర్శి సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. మరిన్ని వివరాలకు కళాశాల స్కిల్ హబ్ కోఆర్డినేటర్ ఎం.గోపికృష్ణ తెలిపారు.

టీడీపీ అధ్యక్షుడు కూరపాటికి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-ముండ్ల మూరు : ముండ్లమూరు మండల టిడిపి అధ్యక్షుడుగా రెండ వసారి ఎన్నికైన కూర పాటి శ్రీనివాసరావుకు బీసీ సాధికారక కమిటీ సభ్యులైన, టిడిపి రజక సాధికార కమిటీ దర్శి నియోజకవర్గ కన్వీనర్ పూరిమెట్లయల్లయ్య, చాత్తాద శ్రీ వైష్ణవ సాధికార కమిటీ రాష్ట్ర మెంబర్ టి లక్ష్మీనారాయణ బాబు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూరపాటి శ్రీనివాసరావుకు పూలమాలతో దుశ్యాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి నియోజకవర్గం లోని బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. బీసీలపై వారికి ఉన్న అభిమానాన్ని బీసీలందరూ వారికి రుణపడి ఉండాలన్నారు. అదే బాటలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆదర్శంగా తీసుకొని మండల బీసీలందరూ పయనించాలని అన్నారు. వారి అభివృద్ధికి పాటుపడాలన్నారు. టిడిపికి బీసీలు వెన్నుముక లాంటి వారిని, వారికి అండగా నిలిచి వారందరినీ కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గ్రామ కమిటీల ఎంపిక లో బీసీలకు మరింత చోటు కల్పించి అండగా నిలవాలన్నారు.

వీఆర్వో పోస్టులను భర్తీ చేయాలి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వీఆర్వోల పోస్టు లను భర్తీ చేయాలని జిల్లా వీఆర్వోల సంఘ ప్రధాన కార్య దర్శి ఏసి ఆదిరెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నూత నంగా విడుదల చేసిన జీవో నెంబర్ 4 వల్ల అధిక పని భారం పెరుగు తుందన్నారు. అంతే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న వేలాది మంది విఆర్ఓల పోస్టులను వెంటనే ప్రభు త్వం స్పందించి సవరించాలని కోరుతూ సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమ ంలో తహసిల్దార్ వేమూరి ఆదిలక్ష్మి ఎంపీడీవో డి.సురేష్ బాబులకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వీఆర్వోల సంఘ నాయకులు కె రవికుమార్ మండల వీఆర్వోల సంఘం అధ్యక్షులు ఎం శ్రీనివాసులు జిల్లా మండల వీఆర్వోల సంఘం నాయ కులు జి వినీల వినోద్ కుమార్ జాలయ్య, ముంతాజ్ మధుబాబు దాసరి శ్రీనివాసులు హనుమంతరావు ఆయా సమస్యలపై వినతి పత్రం అందజేసిన వారితో ఉన్నారు.

వివాహ వేడుకల్లో దర్శి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ముండ్ల మూరు : మండలం లోని పూరిమెట్ల గ్రామా నికి చెందిన వైయస్సార్ సిపి నాయకులు చొప్ప రపు రామేశ్వరరావు కుమారుడు నూతన వరుడు చొప్పరపు ఆంజనేయులు, అదే గ్రామానికి చెందిన కనుకు ఎలమందారెడ్డి కుమారుడు నూతన వరుడు కనుక వెంకటరెడ్డి వివాహ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా వైయస్సార్ సిపి జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి హాజరై నూతన వరుడు లకు అక్షింతలు వేసి ఆశీర్వదించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా గ్రామ బస్టాండ్ సెంటర్ నుండి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు మేళ తాళాలతో పూలు చల్లుతూ ఘనంగా పెళ్లి మండపాల వద్దకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి మండల అధ్యక్షుడు చింతా శ్రీనివాస్ రెడ్డి, వైయస్సార్ సిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి మేడికొండ జయంతి, ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానంద రెడ్డి, జడ్పిటిసి తాతపూడి మోజెస్ రత్నం రాజు, వైస్ ఎంపీపీ బంకా రమణమ్మ నాగిరెడ్డి, రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్ రెడ్డి,వైసీపీ మండల మాజీ కన్వీనర్ సూరి దేవర అంజయ్య, ఉమ్మారెడ్డి భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిశ్చితార్థ వేడుకల్లో బైరెడ్డి, దారపనేని

విశాలాంధ్ర-పామూరు రూరల్ : పట్టణ అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్, బాలాజీ జ్యువెలర్స్ అధినేత గుత్తి వెంకటరాజ, బుజ్జమ్మ దంపతుల కుమార్తె దివ్య, నెల్లూరు జిల్లా వింజమూరు కు చెందిన జలగం వెంకటరత్నం, దొరసాని దంపతుల కుమారుడు వెంకట నరేంద్రల నిశ్చితార్థం నెల్లూరు జిల్లా వరికుంటపాడు లోని శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ నిశ్చితార్థ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ చైర్మన్ బైరెడ్డి జయరామి రెడ్డి, దేవస్థానం నిర్మాణ ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ దంపతులు, సిఎస్పురం సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బోయిళ్ళ నారాయణరెడ్డిలు పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. గుత్తి అనిల్ ,లక్ష్మీ యశస్విని దంపతులు, తిరుమల శెట్టి అశోక్, కల్పన దంపతులు,కనిగిరి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య, ఉప్పలపాటి హరిబాబు, పాలపర్తి వెంకటేశ్వర్లు, ఊస మధుసూదన్ రావు, నరసింగు సాంబశివరావు, బండ్ల నారాయణ, దరిశి రాము, సుబ్రహ్మణ్యం, ఓగూరి నరసింహారావు, తదితరులు నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

పేదల పక్షపాతి సుందరయ్య

విశాలాంధ్ర-వెలిగండ్ల : పేదల కోసం వారి విముక్తి కొరకు నిరం తరం కృషిచేసిన ఏకైక వ్యక్తి పుచ్చలపల్లి సుం దరయ్య అని సీపీఎం మండల నాయకులు రావెళ్ల మాలకొండయ్య అన్నారు. సోమవారం మండలంలోని రామలింగా పురంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమం సీనియర్ కామ్రేడ్ మల్లెల దేవమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈసంద ర్భంగా మండల సీపీఎం నాయకులు రావెళ్ల మాలకొండయ్య, పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యంత ఆదర్శవంతమైన నాయకుల్లో అగ్రగామి పుచ్చలపల్లి సుందరయ్యని , భూమికోసం భుక్తి కోసం, పేదల విముక్తి కోసం వ్యవసాయ కూలీల కోసం వ్యవసాయ కార్మిక సంఘం స్థాపించిన వ్యక్తి అని, జాతీయస్థాయిలో గుర్తింపు పొంది పార్లమెంటుకు సైకిల్ పై వెళ్లిన ఆదర్శ నాయకుడని, తెలంగాణ రైతంగ సాయుధ పోరాటానికి ప్రత్యక్ష సారథ్యంవహించిన వ్యక్తి అని,సిద్ధాంతాన్ని ఆచరణతో మేలవించగలిగిన శక్తిసామర్థ్యాలను గుర్తించిన సిపిఐ (ఎం) ప్రథమ ప్రధాన కార్యదర్శిగా అంచలంచలుగా ఎదుగుతూ సమాజం కోసం త్యాగం చేయటం, ప్రజల పట్ల నమ్మకం పోరాటాల పట్ల నిబద్ధత, మార్క్సిస్టు సిద్ధాంతం పట్ల అంచలంచలుగా విశ్వాసం కలిగిన ఆయన వ్యక్తిత్వాన్ని కొనియాడిందని వారన్నారు. రాజకీయ విలువలు దిగజారిపోయి కుళ్ళి కంపు కొడుతున్న వ్యవస్థకు నూతన రాజకీయ విలువలు కలిగిన సమ సమాజ స్థాపనే ప్రత్యామ్నాయం అవుతుందని, అలాంటి వ్యవస్థ సోషలిజం తోనే సాధ్యపడుతుందని వారన్నారు ముందుగా రామలింగాపురం, వెలి గండ్లలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. కార్యక్రమంలో రమా దేవి, పూజిత్, వంశీ, శ్రీలత, తరుణ్, నాగేశ్వరీ, లక్ష్మయ్య, చక్రిరావు పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంపులు విద్యార్థులకు ఉపయోగకరం

విశాలాంధ్ర-ఒంగోలు : ఆర్ ఎస్ ఆర్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిల్డ్రన్ సమ్మర్ క్యాంపు ఒంగోలు డిఆర్ఎం ఎం మున్సిపల్ హై స్కూల్ నందు విద్యార్థులకు గత 20 రోజుల నుంచి ఉచితంగా సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వాహకులు చిక్కాల కిరణ్ కుమార్ తెలిపారు. సోమవారం ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు వేసవి శిబిరాలు విజ్ఞానదాయకమని తెలిపారు. ఈ వేసవికాలములో విద్యార్థులు టివి, సెల్‌ఫోన్‌లకు బానిసలు కాకుండా వారిలోని సృజనాత్మకతను బయ టకి తీయడానికి సమ్మర్ క్యాంపులు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ శిబిరంలో విద్యార్థులకు సైన్స్ ప్రయోగాలు తోపాటు వాలీబాల్ కర్రసాము క్రికెట్ మిచ్చున్ మార్బల్ ఆర్ట్స్ డైనమిక్ ఫిట్నెస్ నేర్పించడం, తదితర ఆటలు పాటలతో పాటు మహనీయుల జీవితాలు పరిచయం చేయడం విద్యార్థులకు ఎంతో ఉపయోగమని తెలిపారు. కార్యక్రమంలో బిసి సమైక్య సమితి రాష్ట్ర అధ్యక్షులు సినీ నటులు దన్నారపు మస్తాన్రావు మద్దు లూరు శ్రీనివాసరావు. బాబురావు తదితరులు పాల్గొని విద్యార్థులు అభినందించారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-పామూరు : హనుమంతుని పాడు మండలంలోని నందనవనం గ్రామంలో శ్రీశ్రీశ్రీ నాగ పరివార సమేత పోలేరమ్మను ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ కుటుంబసభ్యులు ఆదివారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. తిరుణాల సందర్భంగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు చేసారు. కార్యక్రమంలో ఆకుపాటి రమణయ్య ఆకుపాటి శ్రీనువాసులు, కావేటి సత్యం, కుల్లూరి సుబ్బారావు దేవస్థాన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో

నిర్లక్ష్యంగా వహిస్తే ఉపేక్షించం

- ఎస్పీ తుషార్‌డూడి

విశాలాంధ్ర - బాపట్ల : నిర్ణీత గడువులోగా అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ ఎస్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారులు వారి సమస్య లను స్వేచ్ఛగా ఎస్పీకి విన్నవించుకున్నారు. కుటుంబ కలహాలు, భర్త అత్తారింటి వేధిం పులు, భూ-ఆస్తి వివాదాలు, ఇతర సమస్యలపై వచ్చిన 50 అర్జీలను ఎస్పీ పరిశీలించారు. సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి అర్జీలను చట్ట పరిధిలో విచారించి నిర్ణీత గడువులోగా పరిష్కరిం చాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారానికి తీసుకున్న చర్యలకు సంబం ధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని తెలిపారు. పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని పోలీస్ అధికారులను హెచ్చరించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఎస్ఐ శ్రీనివాస్ ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

రేపు జిల్లాకు ఇన్‌ఛార్జ్ మంత్రి కొలుసు రాక

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధి సమీక్ష సమా వేశం ఈ నెల 21వ తేదీ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ జె. వెంకటమురళి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన సమీక్ష నిర్వహిస్తారని తెలి పారు. ఈ సమీక్ష సమావేశం బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమీక్షా సమా వేశానికి జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనులపై పూర్తి సమగ్రసమాచారంతో కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన తెలిపారు.

ఉమ్మడి గుంటూరు జిల్లా డీఈఓ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయండి

- ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక బాపట్ల తాలూకా పిలుపు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : 21వ తేదీన ఉమ్మడి గుంటూరు జిల్లా డీఈఓ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక బాపట్ల తాలూకా సభ్యులు పిలుపునిచ్చారు. బాపట్ల పట్టణంలోని స్థానిక ఎస్టీయు జిల్లా కార్యాలయం వద్ద బాపట్ల తాలూకా ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక నాయకులు సమావేశమై ప్రభుత్వం అనుసరిస్తున్న ఉపాధ్యాయ పాఠశాల, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం సానివేత ధోరణి అనుసరిస్తుందని గత ప్రభుత్వం చేసిన విధానాలని ఈ ప్రభుత్వం కూడా అనుసరిస్తుందని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదికసభ్యులు తెలిపారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన యుటిఎఫ్ నాయకులు వినయ్‌కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం 117 జీవో ద్వారా ఆరు రకాల పాఠశాలలుగా విభజించి విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలలకు పోయే విధంగా వ్యవహరించిందన్నారు. ఈ ప్రభుత్వం 9 రకాల పాఠశాలలుగా విభజించి గత ప్రభుత్వం చేసిన విధానాల్ని అనుసరిస్తూ విద్యార్థులను ప్రైవేట్ పాఠశాల పంపించడానికి పూనుకున్నద న్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐక్య ఉపాధ్యాయ సంఘాల ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ చాంద్ భాషా మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన 117 జీవోని మార్పు చేస్తూ ఈ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోలు 19, 20,21 జీవోలు 117 జీవోకు ప్రత్యామ్నాయంగా లేవన్నారు. ఎస్టీయూ జిల్లా అధ్య క్షులు బడుగు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులుగా సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాల న్నారు. భాగస్వాములు అవ్వాలని కోరుతూ ఈనెల 21వ తేదీన గుంటూరు జిల్లా డిఈఓ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలని, సమస్యలు పరిష్కారం కాకపోతే, 23వ తేదీన రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయ ముట్టడిని కూడా విజయ వంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయబాబు, సురేష్, సుభాని, బి నాగరాజు, నారాయణ, పివి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్ అర్జీలపై ఆడిట్ నిర్వహించాలి

- కలెక్టర్ జె.వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : పిజిఆర్ఎస్ అర్జీలపై ఆడిట్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మం స్థానిక కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జరిగింది. జిల్లా నలు మూలల నుంచి వచ్చిన బాధితులు అర్జీల ద్వారా తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. 170 దరఖాస్తులు నమోదయ్యాయి. అర్జీదారుల సమస్య లను కలెక్టర్ సావధానంగా విన్నారు. వాటికి అక్కడికక్కడే ఆయన పరిష్కార మార్గం చూపారు. తన పరిధిలో లేని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. కొన్నిటిని క్షేత్రస్థాయి పరిశీల నకు, మరికొన్నింటిని విచారించాలని అధికారు లను ఆదేశించారు. పీజీఆర్ఎస్ లో నమోదయ్యే ప్రతి అర్జీని అధికారులు నిశితంగా పరిశీలించి, పరిష్కరించాలని కలెక్టర్ చెప్పారు. పరిష్కారమైన అర్జీకి సంబంధించిన సదరు ఫిర్యాదుదారుడి ఇంటి వద్దకు వెళ్లి ఫోటో అప్ లోడ్ చేయాల్సి ఉందన్నారు. ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించడం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఏపీ ఎఫ్ ఆర్ ఎస్ ద్వారా గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ఆన్ లైన్ హాజరు వేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధి కారి జి గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

పర్చూరు నియోజకవర్గంలో బీటీ రోడ్లకు కళ

- రూ.13.25 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణం
- ఎన్నికల హామీ అమలుకు ఎమ్మెల్యే ఏలూరి శ్రీకారం
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

విశాలాంధ్ర - యద్దనపూడి : వైసిపి ఐదేళ్ల పాలనలో ముంతల మయంగా మారిన పర్చూరు నియోజకవర్గంలో పలు రహదారులకు కూటమి ప్రభుత్వంలో మహర్దశ పట్టనుంది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృషి ఫలితంగా పర్చూరు నియోజకవర్గంలోని పలు రహదారులకు ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద ప్రభుత్వం రూ. 13.25 మంజూరు చేస్తూ నిధులు విడుదల చేసింది. దీంతో పర్చూరులోని పలు రహదారులు బీటీ రోడ్లతో కళకళలాడనున్నాయి. గత ఐదేళ్ల అస్తవ్యస్త అధ్వానపు రహదారులతో ఇబ్బందులు పడిన ప్రజలకు ఊరట లభించనుంది. ఎమ్మెల్యే ఏలూరి కృషి ప్రభుత్వం నిర్ణయంతో నిత్యం వంద లాది వాహనాలు, ప్రజల రాకపోకలతో రద్దీగా ఉండే రోడ్లకు పెట్టకే లకు మోక్షం లభించింది. ప్రధానంగా కోనంకి వలపర్ల, కడవకుదురు ఇంకొల్లు ప్రధాన రహదారి నుంచి చింత గుంపుల, విజ నంపాడు నుంచి తిమ్మరాజుపాలెం వరకు రహ దారులు బీటీ రోడ్లతో ఇక కళకళలాడనున్నాయి.

-రూ.1325కోట్లు మంజూరు

పర్చూరు నియోజకవర్గంలో పలు పల్లెలకు రహదారులకు ఆర్ అండ్ బి కనెక్టివిటీ రోడ్లకు కూటమి ప్రభుత్వం రూ. 13.25 కోట్లు మంజూరు చేస్తూ నిధులు విడుదల చేసింది. ప్రధానంగా విజనంపాడు నుంచి తిమ్మరాజుపాలెం వరకు వయా పోలూరు, శ్యామల వారి పాలెం వరకు నాలుగు రిచ్ ల వారీగా మొత్తం 10.50 కిలోమీటర్లు రూ.7.50 కోట్లు తో నిర్మాణం చేపట్టనున్నారు. అలాగే కడవకుదురు ఇంకొల్లు ఆర్ అండ్ బి రోడ్డు నుంచి చింతగుంపల రహదారి రూ 1.60 కోట్లు మంజూరు చేశారు. ఎన్ హెచ్ 16 కోనంకి నుంచి వలపర్ల వయ జంగమేశ్వరం వరకు

మూడున్నర కోట్లతో రహదారి నిర్మాణం చేపట్టనున్నారు. అలాగే ఎన్ హెచ్ 16 బొల్లాపల్లి వరకు 65 లక్షలు మంజూరు చేశారు.

- హామీ ఇచ్చి ఏడాదిలోనే నిధులు తెప్పించి...

ఎమ్మెల్యే ఏలూరి గత ఎన్నికల సమయంలో కోనంకి, వలపర్ల , ద్వారకాపాడు,చింతగుంపల, విజనంపాడు ,పోలూరు శ్యామలవారిపాలెం ,బొల్లాపల్లి, గ్రామాలలో ప్రజలకు అధికారంలోకి వచ్చిన వెంటనే రహదారుల నిర్మాణం చేపడుతానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే ఏలూరి ఆయా గ్రామాల ప్రజలకు ఇచ్చిన మాటకు అనుగుణంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. పలుమార్లు పైళ్లపై ఆయా శాఖల అధికారులతో చర్చించి వెంటనే నిధులు మంజూరు చేసేలా ఒత్తిడి తెచ్చారు. ఎమ్మెల్యే ఏలూరి కృషి ఫలితంగా రూ.13.25 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం నిధులు విడుదల చేసింది.

- రోడ్డుకో చరిత్ర....

గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పలు రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కొత్తగా వచ్చిన వైసీపీ ప్రభుత్వం రహదారుల టెండర్లు అన్ని రద్దుచేసి రోడ్ల నిర్మాణానికి అనుమతులు నిలిపివేసింది. దీంతో రహదారుల నిర్మాణం పూర్తిగా నిలిచిపోయింది. చిన్నగంజాం మండలం చింతగుంపల రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిసి రోడ్డు నిర్మాణానికి రెండు కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసి మంజూరు చేయించారు. వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే టెండరు రద్దు చేయడంతో రోడ్డు పనులు నిలిచాయి. గత ఐదేళ్లు గ్రామస్తులు నరకయాతన అనుభవించారు. గుంతలు తేలన రోడ్లతో ప్రజలు ప్రయాణానికి భయభ్రాంతులకు గురయ్యారు. అలాగే వైసిపి హయాంలో ఐదేళ్లు కోనంకి నుంచి వలపర్ల రహదారి మరమతులకు నోచుకోకపోవడంతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సొంత నిధులతో మరమ్మతులు చేయించారు. అలాగే వలపర్ల తెలుగు యువత ఆధ్వర్యంలో శ్రమదానం చేసి రోడ్డు గుంతలు పూడ్చారు. పోలూరు వయా విజనంపాడు ,తిమ్మరాజుపాలెం రహదారి 2014లో ఎమ్మెల్యే ఏలూరి సారధ్యంలో పది లక్షల వ్యయంతో మరమ్మతులు చేపట్టారు. తర్వాత వైసిపి పాలనలో రోడ్డు మరమ్మత్తులు, నిర్మాణానికి నోచుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

- రాళ్లు తేలిన దారులు...

వైసిపి అసమర్ధ ఐదేళ్ల పాలనలో పర్చూరు నియోజకవర్గంలోని రహదారులన్నీ దెబ్బతిన్నాయి. ఐదేళ్లు రోడ్లు అభివృద్ధికి నోచుకో పోగా మరమ్మత్తులకు కూడా చిల్లి గవ్వ ఇవ్వని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం సాగించాల్సిన దుస్థితి నెలకొంది. గత 2018 ప్రభుత్వ హయాంలో టెండర్లు పిలిచిన రహదారులన్నీ రద్దు చేసి చోద్యం చూశారు. ఎటుచూసిన రాళ్లతో దారులు ...తెరిచిన గుంతలు దర్శనమిచ్చాయి. అస్తవ్యస్త రహదారులతో వాహనదారులు గాయాల పాలయ్యారు. పల్లె ప్రగతికి ఆనవాళ్లుగా నిలిచే రహదారులు రాళ్లు తేలి గుంతలతో అస్తవ్యస్తంగా మారడంతో వాహనదారుల ఒళ్ళు హూనం అవుతున్నాయి. ఎమ్మెల్యే ఏలూరి కృషి ఫలితంగా పలు రహదారులు బీటీ రోడ్లతో నూతన సొబగులు సంతరించుకోనున్నాయి.

21న ప్రకాశం కలెక్టరేట్ ముట్టడి

విశాలాంధ్ర - మార్టూరు : అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 21వ తేదీ ఉమ్మడి ప్రకాశం జిల్లా ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిచేయనున్నట్లు ఐక్యవేదిక నాయకులు సోమవారం సాయంత్రం తెలిపారు. స్థానిక మండల విద్యా వనరుల కేంద్రం వద్ద సోమవారం సాయంత్రం నిర్వహించిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. తరగతి గదిలో ఉపాధ్యాయ విద్యార్థుల నిష్పత్తి 1:35 గా ఉండాలని విద్యార్థులు 45కు మించితే రెండవ సెక్షన్ ప్రారంభించాలని, మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులుగా స్కూల్ అసిస్టెంట్లను నియమించటం మంచి పద్ధతి కాదని విరమించుకోవాలని, బదిలీలలో ఉపాధ్యాయ పోస్టులు కొన్ని బ్లాక్ చేసి చూపటం సరైన పద్ధతి కాదని అన్ని ఖాళీలు చూపాలని తదితర డిమాండ్ల సాధన కోసం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపట్టినట్లు వారి తెలిపారు. గుర్తింపు పొందిన ఏడు ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి ఉపాధ్యాయులంతా హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. కార్యక్రమం లో ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ మాదుగుల కిషోర్, వై రాజారావు, షేక్ జాన్ బాషా, యుటిఎఫ్ నాయకులు లక్ష్మీకాంత్, కె వేణు,మువ్వల సుబ్రహ్మణ్యం, మునలయ్య, శిఖ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.